A

అడల్ట్స్ ఓన్లీ కథ!

# పెళ్లయ్యాకే!

## -జి. పి. రామ్‌చంద్

''ఏం బావా రెడీనా'' నిశ్చల అతడివైపు చిలిపిగా కన్నుగీటి అడి ది.

అతడు ఆమె వైపు చూశా . మనసులో అలజడి. దాన్ని మొహంలో కన్పించ యకుండా వుంచడానికి చాలా ప్రయత్నం చేస్తున్నాడు.

''అవును బావా నేనీ చీరలో ఎల ఉన్నాను?''



అప్పుడు గమనించాడు. ఆశ్చర్యంగా చు అడిగాడు ''అవునూ ఏంటి వాళ చీరకట్టుక న్నావ్. ఎప్పుడూ డ్రెస్సులు వేసే దానివిగా?''

అతడివైపు చిలిపిగా చూస్తూ ''కొన్ని సమయాల్లో చీరనే బెటర్ బావా!'' కొన్ని సమయాల్లో అనే పదాన్ని నొక్కి చెపుతున్నపుడు ఆమె నీరజాక్షులు సిగ్గుతో వాలిపోవడం గమనించాడు.

''అయినా చూడబోతూ రుచి అడుగుతావేం బావా? మరికాసేపట్లో చీరలోని విశేషం నీకే అర్థమవుతుందిలే'' అంది.

అతడు స్టైల్‌గా భుజాలెగరేసి కుర్చీలో సర్దుకుకూర్చున్నాడు.

ఆమె హాల్ మధ్యలో అతడికి ఎదురుగా నిలబడుంది. ఎడమచేతిని నడుం మీద వుంచి కుడిచేతిని గడ్డం కింద ఆన్చి నిలబడుంది. ఆ భంగిమలోని వయ్యారానికి అతడిలో అలజడి జడి.

''బావా నేను మొదలుపెడుతున్నా! మొదలుపెట్టబోయే ముందే మన పందెంలోని షరతుల గురించి మరోసారి నీకు గుర్తుచేస్తాను''

''సరే కానియ్'' చిరునవ్వుతో చూస్తూ అన్నాడు.

''నీ కోరిక ప్రకారమే నా సౌందర్యాన్ని నీవు వీక్షించే అవకాశం కల్గిస్తున్నాను. ఇది నీ నిగ్రహానికి పరీక్ష. అయితే ఎట్టిపరిస్థితుల్లోనూ నన్ను తాకరాదు. కళ్ళు మూసుకోరాదు. ఆ కుర్చీలో నుంచి లేచి పోరాదు. ఆ కార్పెట్ దాటి రారాదు. నన్నే చూస్తూండాలి''

''ఆపావు. ఎటు తిరిగీ నేను ఓడిపోయే అవకాశాలే ఎక్కువగా వున్నాయి వీటిలో. ఇంత డొంకతిరుగుడుగా చెప్పే కంటే నీకిష్టం లేదని చెప్పచ్చుగా'' ఉక్రోషంగా అన్నాడు.

కిలకిల నవ్వి ''మరేం...అందుకే మన...''

''వద్దు...చెవులు గట్టిగా మూసుకుని... మన పెళ్లయ్యాకే ఏ సరసమైనా అంటావు. అసలు మీ ఆడాళ్లకు ఇదేం జబ్బు. ఏమడిగినా పెళ్లయ్యాకే పెళ్లయ్యాకే అంటారు. పెళ్లికి ముందైతే ఏంటట?''

''తంటాట. నీకిష్టం లేకపోతే చెప్పు ఇప్పుడే ఈ పందెం కాన్సిల్. మన పెళ్ళి...''

'' ఆ..హహ...వద్దులే. నిన్ను ముట్టుకోకుండా నా నిగ్రహంతో నిన్నీ రాత్రి అందుకుంటాను. సరేనా కానీయ్ ఇక''

''సరే. మొదలుపెడుతున్నా...'' ఊరిస్తున్నట్లు సాగదీసింది.

''నీదే ఆలస్యం. కనురెప్పయినా కొట్టకుండా చూస్తాగా కానీయ్''

''బెస్టాఫ్ లక్'' అంది.

''థ్యాంక్స్'' అని కుర్చీలో సర్దుకుకూర్చున్నాడు. జరగబోయేది ఊహించుకుంటూ వుంటే అతడి శ్వాసవేగం పెరగసా

గింది. ఆమె వైపే కళ్ళప్పగించి చూడసాగాడు.

ఆమె వెనక సూర్యుడు పశ్చిమ కొండల్లోకి కుంగుతున్నాడు. లేతకిరణాలు కిటికీలోనుంచి ఆమె వెనకవైపు నించి పడి ఆమె ఆకారంలో బంగారు మెరుపుతీగ చుట్టినట్టుంది.

ఆమె కొంగును తీయబోతూ ''ఛీ నాకు సిగ్గేస్తోంది బావా'' అని రెండు చేతులతో మొహాన్ని దాచుకుంది.

''అమ్మో... ఇదన్యాయం. ఇంత సేపు నన్ను హాట్ ఒవెన్‌లో కూర్చొబెట్టి సగం మధ్యలో ఆపుతావా?'' చిరుకోపంతో

''నిశ్చల డౌన్‌డౌన్. మాట తప్పిన నిశ్చల డౌన్‌డౌన్'' అని కుర్చీలోనే ఎగిరెగిరిపడ్డాడు.

''ఆపాపు బావా... ఇదిగో మొదలు పెడుతున్నా'' అనగానే అతడు శాంతించి కుర్చీలో తిరిగి కూర్చున్నాడు.

భుజం పైని కొంగును మెల్లగా తీస్తుంటే తెరతొలగిన అందాలు చూసి అతడి శ్వాసలో వేడి పెరగసాగింది. అది పాము బుసలాగుంది.

''ఏంటి బావా అలా బిగుసుకుపోయావ్. రాయిలా నాపాదం తాకించి రాతిని పతిని చేయమంటావా?''

''అమ్మో వద్దు'' అని ఎగిరిపడ్డాడు. ఆమె తాకినా పందెంలో తను ఓడిపోతాడు. దాంతో ఈ రాత్రి ఆమెతో గడిపే అవకాశం ఉండదు.

ఆమె పగలబడి నవ్వింది.

అతడివైపే చూస్తూ తన చేతిలో వున్న చీర కొంగును వెనకనించి ఒకసారి ముందుకు తీసుకుని వచ్చి మెల్లగా కిందికి జార్చింది.

ఇప్పుడు నిశ్చల ఉదరం పైనుంచి చాలా అందంగా కన్పిస్తోంది.

పచ్చని మేనిఛాయలో కడుపు భాగం నగ్నంగా కన్పిస్తోంది. స్వర్ణ కమలమేదో నాభి అయినట్లుంది. కాస్త ఉబ్బెత్తుగా వున్న పొట్టపై లోతుగా బొడ్డు, కాస్త కింద అలలుగా చీరకుచ్చిళ్లు. ఆమె చేయి మెల్లగా వాటిపై పడింది. ఒక్కో కుచ్చిళ్ళపై మడతను అత్యంత మెల్లగా తీయసాగింది.

వడ్డున పడిన చేపలా ఉంది అతడి పరిస్థితి. అసహనంగా కదులుతున్నాడు.

''కుచ్చిళ్ళు తీయడానికి ఇంత సేపా?!'' కుర్చీలో నుంచి కాస్త పైకి లేచి అసహనంతో అడిగాడు.

తను వంచిన తల ఎత్తకుండానే అతన్ని చూసి నవ్వింది. కవ్వింపుగా ''పోనీ నీవు త్వరగా తీద్దువు రా బావా!'' అంది.

''అయ్య బాబోయ్! ఇంతాలస్యం చేయచ్చునేనా?''

''ట్యూబ్‌లైట్ ఇప్పుడు వెలిగిందమ్మా... అందుకే చీరకట్టుకున్నది'' ముద్దుగా తలాడించింది.

''అవును బావా! మరి మొదటిరాత్రి నేను చీరకట్టుకోవాలా? లేక ఆలస్యం కాకుండా ఉండడానికి నైటీ వేసుకోవాలా?'' చిలిపిగా అడిగింది.

''అప్పుడు ఛాన్స్ నాది కదా! నీ ఇష్టం. ఏదేస్కొచ్చినా నాకభ్యంతరం లేదు'' అతడూ అంత చిలిపిగా సమాధానం ఇచ్చాడు.

నిశ్చల వెంటనే అంది ''అయితే అప్పుడు నేనేం వేస్కోకుండానే పాలగ్లాసుతో వచ్చేస్తా...''

''రాక్షసి'' అని కొట్టడానినకన్నట్లు లేచాడు.

''ఏంటి కొడ్తావా? కొట్టు కొట్టు'' అని దగ్గర దగ్గరికి రాబోతుండగా

అతడు చటుక్కున దూరం జరిగి''ఏయ్ రాక్షసి! దూరం దూరంగా వుండు'' అన్నాడు కుర్చీలో ఒదిగి పోతూ.

అతడినా స్థితిలో చూసేసరికి నవ్వాగలేదామెకు. అలా కదలికదలి నవ్వుతుండగానే చీర మొత్తం ఆమె చుట్టూ కిందపడిపోయింది.

''బాబోయ్ దీనిక్కూడా ఎంత తొందరో చూడు బావా... నీలాగే'' అంది కన్నుగీటి.

ఆమెనలా చూస్తుంటే అతడి శరీరం అంతా సెగలు కక్కసాగింది. అరచేతుల్లో చెమటలు పట్టసాగాయి. వెళ్లి గట్టిగా కౌగలించికోవాలనుంది. 'అలా చేస్తే ఈ దెయ్యం ఒప్పుకుంటుందా?!' ముట్టుకుంటే పందెం ఓడిపోతాడు. ఓడిపోతే రాత్రి తన ఒడిచేరదు. శృంగారం బడిలో రాత్రి పలకపై 'అ ఆ'లు దిద్దలేడు. 'పెళ్లికి ముందు ఒక్కసారి' అని అడిగిన దాని ఫలితం ఇది.

గోముగా ''బావా'' అన్న పిలుపుకు

ఒక్కొక్క రచయిత ఒక్కొక్క పాత్రను సృష్టిస్తాడు. ఆ పాత్ర రచయిత కంటే ఎక్కు గుర్తింపు పొంది పాఠకుల అభిమానం చూరగొంటుంది. లీఫాక్ సృష్టించిన త ఫాంటమ్ లీఫాక్ కన్నా ఎక్కువగా పేరు తెచ్చుకుంది. అమెరికన్ చైనీస్ జానప కథల ఆధారంగా వాటి ప్రేరణతో ఫాంటమ్‌ను సృష్టించిన లీఫాక్ ఆ పాత్ర ద్వారా కోట్ల రూపాయలు సంపాదించుకున్నాడు.

రె డవ ప్రపంచ యుద్ధంలో పని వత్తిడిలో క్షణం తీరికలేని జర్మనీ నియంత హిట్లర్ సైతం ఎలాగో తీరిక చేసుకుని ఫాంటమ్ ఫీచర్‌ని చదివేవాడు. హిట్లర్ లాగే ఇటలీ నియంత ముస్సోలినికి కూడా ఫాంటమ్ అంటే ప్రాణం.

లీ క్ ఇరవై రెండేళ్ల వయసులో ఫాంటమ్ పాత్రకు ప్రాణప్రతిష్ఠ చేశాడు. లీఫాక్ రాబిన్‌హుడ్ కథలు, టార్జాన్ కథల ప్రభావం మొదట్లో ఎక్కువగా వుండే క్రమేపీ తన సొంత శైలితో పాఠకుల హృదయాల్లోకి ప్రవేశించి ఫాంటమ్‌ను రకుల హృదయాల్లో నిలిపాడు. ముందుగా ఫాంటమ్ పాత్రకి జిమ్మీ

## కో ది అభిమానుల క్రేజీ హీరో 'ఫాంటమ్'



అనే ు పెట్టి కథలు రాసేవాడు. అది నచ్చక దానిని కట్‌వాకర్ అని మార్చా . అది కూడా నచ్చక ఫాంటమ్ అన్న పేరు పెట్టాడు. ఆ పేరు పెట్టిన ముహూ బలం ఏమిటోగానీ లీఫాక్ కన్నా ఎక్కువ పేరు తెచ్చుకుంది ఆ పాత్ర.

ఫా ంటమ్‌కు చేదోడు వాదోడుగా డెవిల్ అనే కుక్క హీరో అనే గుర్రం చేసే సాహస త్యాలు పిల్లలను విపరీతంగా ఆకర్షిస్తాయి. ఫాంటమ్ కథల ద్వారా కేవలం నోదాన్నే కాకుండా క్రీడల పట్ల బాలల్లో ఆసక్తి కలిగించాడు లీఫాక్. సత్యం హింస దీన జనోద్ధరణ మొదలైన మంచి లక్షణాలను తన పాత్ర ద్వారా పాఠకు ు అందించాడు. ఫాంటమ్‌ని సృష్టించిన లీఫాక్ ఆర్టిస్ట్ కాదు. కథ, సంభా లు రాసి ముగ్గురు ఆర్టిస్‌లతో తగిన బొమ్మల్ని చిత్రించి వాటిని కాపీలు యించి ప్రపంచమంతటికీ అందజేస్తాడు.

ను నలభై ఆరు దేశాల్లో యాభై భాషల్లో ఫాంటమ్ బొమ్మల కథలు ప్రచురింపబ తున్నాయి. అత్యధిక సర్క్యులేషన్‌గల అనేక పత్రికలు ఫాంటమ్ ఫీచర్కు ప్ర కంగా ఒక పేజీ కేటాయించి దానికి అగ్రాసనం ఇస్తున్నాయి. ఒక రోజులో సం వంద కోట్ల మంది పాఠకులు ఫాంటమ్ కథలు చదువుతారని ఓ సర్వేలో లింది. సూపర్‌మాన్, జేమ్స్‌బాండ్, టార్జాన్ పాత్రలను హీరోలుగా చేసి అ చలన చిత్రాలు నిర్మితమయ్యాయి. అలాగే ఫాంటమ్ మీద కూడా కొన్ని మాలు నిర్మితమయ్యాయి. అయితే అవి ఆశించినంత విజయం సాధించ దు. అయినా నిరుత్సాహపడలేదు లీఫాక్. 'కామిక్ ఫీచర్ ద్వారా కోట్ల కొలదీ భిమానుల్ని సంపాదించాను. అదే నాకు చాలు అదే సంతృప్తి' అంటా .

**-కలపర్తి సత్యం**

ఆలోచనల నుంచి బైటికి వచ్చాడు.

ఆమె బ్లౌజ్ విప్పదీసే ప్రయత్నంలో వు. అతడి నరాల్లో రక్తం పరుగులందుకుంది.

''బావా ఈ బ్లౌజ్ హుక్ ఒకటి రాన ోంది. కాస్త హెల్ప్ చేయవా? ప్లీజ్'' ముద్దుగా అడిగింది.

అతడు ఆనందంగా లేచాడు. ఒకడుగ ముందుకు వేసి చటుక్కున ఆగిపోయాడు. ''అమ్మ జాణా! నన్నే బురిడీ క ట్టించాలని చూస్తావా? అది రాకపోతే తెంపేయ్. కావాలంటే మరొకటి కొ కాని '' అన్నాడు.

''వద్దులే. నేనే ఎదో తంటాలుపడ్తా గా బంగారం లాంటి నాకు నచ్చిన బ్లౌజ్''

'' నీ ఇష్టం'' అని అతడు ఆమెనే గమ స్తూ కూర్చున్నాడు.

అది రావటం లేదో లేక తనే ఆలస్యం చ ందో తెలీటం లేదు. అయితే ఆ హుక్‌ను తీసే ప్రయత్నంలో సీరియస్‌గా ఉ ది.

బాబోయ్ ఇలాగే తనను చూస్తూ ఉం తను కంట్రోల్ కావటం కష్టం. మైండ్‌ను డైవర్ట్ చేయాలి. ఎలా? దేనిపై మైండ్‌ని డైవర్ట్ చేయాలి. ఈ ప్రపంచం లో ఏ సమస్య నుంచి డైవర్షనైనా క్స్ మంచి సాధనం. అలాంటిది ఇవుడు ఎదుటిదృశ్యం అందుకు సంబంధి నదే అయినపుడు మరింకే దానిపైకి తన మనస్సును మరల్చాలి?

మొహంపై ఏదో వచ్చిపడే సరికి జ్ఞాపకా దొంతరలోంచి బైటికి వచ్చాడు. మొహంపై పడిన దాన్ని చూసాడు, బ్లౌజ్! టుక్కున తలెత్తి చూశాడు.

ఒక్కసారిగా అతడిలో సంచలన చల. ఆ చల్లటి సాయంకాలం వేడెక్కుతున్న అనుభవం. మసక చీకట్లు అలు ుకుంటున్నాయి. హాల్‌లో లైటు వేయకపోవడంతో మరికాస్త చీకటిగా ఉం అయితే ఆకాశవీధిలోకి తొందరపడి వచ్చిన చంద్రుడు ఆమెను స్పృశించా ే కాంక్షతో ఒక వెన్నెలకిరణాన్ని ఎదపై ప్రసరింపచేశాడు.

ఆ తెల్లటి చంద్రకిరణం ఆమె ఘన వ జాలపై పడి పసిడి వర్ణంతో విశ్లేషణ చెందుతోంది.

ఇప్పుడు నిశ్చల బ్రా, పెట్టికోట్‌తో మ త్రమే ఉంది. గుండెలకు క్రాస్‌లా చేతులు అడ్డుపెట్టుకున్నా కన్పిస్తూనే ఉన్నా యి. అతనిలో కసెక్కిస్తున్నాయి. ఇంకాసేపు అలాగే ఉంటే ఏం జరిగేదో...

బైట తలుపులు కొడుతున్న చప్పు డు విన్పించింది. దాంతోపాటే ''నిశ్చలా'' అన్న మేనత్త గారి కంఠం కూ విన్పించి అదిరిపడ్డాడు.

''అయ్య బాబోయ్ అత్తా మామ వచ్చే ట్లున్నారు. ముందు నువ్వా చీర కట్టుకో...'' తొందర చేస్తూ అన్నాడు.

''మరి జాకెట్'' చిలిపిగా అడిగింది.

అతడు తలకొట్టుకుని ''మహా తల్లీ! అ కూడా...త్వరగా...టైం లేదు''

''మరి మన పందెం?''

''పందెం లేదు గిందెం లేదు,. ముందు నువ్వా చీరకట్టుకో...అనబోయి ఆ..జాకెట్ కూడా వేస్కో'' అన్నాడు.

''ఎంటో బావా! మన పందెం ఇలా మధ్యలో ఆగటం నాకిష్టం లేదు. తిరిగి మరోసారి నువ్వు పందెం అంటావ్. నేను మరోసారి ఇలా... ఊహు...మళ్లీ అంటే కుదర్దు. కాబట్టి ఇప్పుడే ఇది అయిపోనీ...''

అంటున్న ఆమెని ఒక్క జంప్‌తో చేరాడు. కిందపడ్డ జాకెట్‌ను తీసుకుని బలవంతంగా తనే తొడిగించాడు.

చీరను తీసుకుని గబగబా ఆమె నడుంచుట్టూ చుట్టి కుచ్చిళ్లను వేయటం రాక ఆమె చేతికిచ్చాడు.

''ఇదొక్కసారి నన్ను రక్షించవే. బుద్ధుంటే మరోసారి పెళ్లికి ముందు ఏం అడగను. అన్నీ పెళ్ళయ్యాకే'' అని చేతులు జోడించాడు.

అతడి చేతులు పట్టుకుని అతడి నుదుటి మీద ముద్దు పెట్టింది.

''సరే నువ్వెళ్లి మేడ మీద గదిలో పడుకొనుండు'' అని చెప్పి వంటింట్లోకి పరుగెత్తింది. అక్కడే చీర సరిచేసుకుని స్టౌవ్‌పై టీ పెట్టింది.

అంతలో మరోసారి తలుపు బాదిన చప్పుడు కాస్త హెచ్చుస్థాయిలో విన్పించింది. ఒక్కపరుగులో తలుపుబాదిన చప్పుడు కాస్త హెచ్చుస్థాయిలో విన్పించింది. ఒక్కపరుగులో తలుపు దగ్గరికి చేరి తెరిచింది.

లోపలికి అడుగుపెడుతూ ''ఏమిటే ఇంతసేపు. ఏం చేస్తున్నావేమిటి?'' అని అడిగింది తల్లి కోపంగా.

''ఎంత ఆలస్యమైందేమిటి? బావొచ్చాడు. తల్నొప్పొస్తుంది తలకు అమృతాంజనం రాయమన్నాడు. పెళ్లికాముందునుంచే సేవలు చేయటం నాచాత కాదు. కావాలంటే అల్మారాలో అమృతాంజనం సీసావుంది. నువ్వే పూసుకొమ్మని చెప్పి టీ పెడుతున్నా నిష్కర్షగా చెప్పింది.

''అదేమిటే కాబోయే మొగుడికి ఆ మాత్రం చేయలేవా? ఏదీ ఎక్కడున్నాడు?!''

''మేడమీద '' అనగానే ఆమె గబగబా మేడమెట్లెక్కి అతడున్న గది చేరింది.

''ఏరా తలనొప్పా?'' అనడిగింది మేనల్లుడిని అతడు అయోమయంగా అత్త వైపు చూశాడు.

తల్లి వెనకే వచ్చిన నిశ్చల అతనివైపు చూసి కన్నుకొట్టింది. అతడికి అర్థమైంది. తల్లితో అలా చెప్పిందని.

''అవునత్తయ్య తల పగిలిపోతోంది'' అన్నాడు.

మొహంలో బాధను నటిస్తూ.

''ఏదీ అమృతాంజనం '' అని అల్మారాలో వెతికి అతని తలకు పట్టించబోయింది.


నిశ్చల చటుక్కున ఆమె చేతిలోనుంచి సీసా లాక్కొని ''నాక్కాబోయే వాడికి నేనే పట్టిస్తా కాని నువ్వెళ్ళు'' అంది.

''అదేంటే!? ఇప్పుడేగా అలా అని...''

''అ...వు...ను. అప్పుడలా అన్నాను. ఇప్పుడిలా అంటున్నాను. సరా! స్టౌవ్‌పైన టీ ఉంచాను''

''అయితే నే వెళ్లి టీ తీస్కొని వస్తా'' అంది.

''త్వరగా. బావకు తల పగిలిపోతోందట.''



ఆమె కిందికి వెళ్ళిపోగానే అతడు నిశ్చలను దగ్గరకు లాక్కున్నాడు. ముద్దు పెట్టుకోబోతుండగా అమృతాంజనం అతడి కంటిపైన రాసింది. ఒక్కసారిగా అతడి కళ్ళు మండాయి. ఆ మంటకు ''బాబోయ్'' అని అరిచి ఆమెని వదిలేశాడు.

చిలిపిగా కన్నుకొట్టి ''ముద్దు మురిపాలైనా పెళ్లయ్యాకే'' అని గది బైటికి వురికింది నిశ్చల.

★